# మనోళ్ల ముంబయి కతలు



అంబల్ల జనార్దన్

**Manolla Mumbai Katalu**
**Short Story Anthology**
**by Amballa Janardhan**

© Amballa Janardhan
1st Edition 2017

Cover Design
**Prakash Arts**
**Mumbai**
**Mob.: 9819161614**

DTP
**Chintala Sangharsh**
**Kharghar**
**Mob.: 8454922885**
**E-mail: srushti.ts@gmail.com**

Printed At
**Akruthi Printers**
**Hyderabad - 500 020**
**Mob.: 9704026242**

Copies Availabale At
**Nava Chetana Publishing House**
**Vishalandhra Publishing House**
**Navodaya Book House**

**Amballa Janardhan**
**B-204, Dheeraj Kiran CHS Ltd.,**
**Near Infant Jesus School & Dalmia College,**
**Chicholi Bunder Road, Malad (W), Mumbai - 400 064.**
**Tel: (022) 28751550,**
**Mob.: 9987533225, 9619733225, 8850349858**
**E-mail: janamba9@yahoo.com & sujamba8@gmail.com**

**Price Rs. 300/-**

# మనోల్ల ముంబయి కతలు

## ఇదీ కథల వరుస


1. జీవిత సత్యం ........................................................ 1
2. సారం – సంసారం ................................................ 8
3. బయలు బతుకు ................................................ 13
4. లక్కీ సెంటిమెంట్ ................................................ 16
5. పట్టాభి'షోఖం' ................................................ 20
6. సమ్(?)బంధాలు ................................................ 26
7. భూతల స్వర్గం ................................................ 37
8. శ్రీకారం ................................................ 41
9. పని తోడిదే లోకం ................................................ 48
10. వైశాల్యం ................................................ 54
11. సన్యాసిరావూ – సబర్బన్ ట్రైనూ ................................ 61
12. ఆస్వాదన ................................................ 67
13. స్వయం ఉపాధి ................................................ 72
14. వి.ఆర్.ఎస్. అను స్వచ్ఛంద పదవీ విరమణ ...................... 77
15. జాతకం ................................................ 83
16. 'పాసింగ్ ద బక్' అను నెట్టుడాట ................................ 88
17. ఆకాశం అంచుల్లోకి ................................................ 94
18. పసికూనలు – ప్రచారవీణలు ................................ 100
19. చిత్తం శివుని మీద... ................................................ 108
20. ద్వంద్వ నీతి ................................................ 111
21. బాస్ ................................................ 115
22. వీడిన మబ్బులు ................................................ 118
23. భూమి గుండ్రంగానే ఉంది నిఝం! ................................ 122
24. చివరకు మిగిలింది? ................................................ 125
25. నేను తాతనయ్యానోచ్! ................................................ 128
26. స్థిత ప్రజ్ఞత ................................................ 137
27. బొమ్మ వెనుక ................................................ 140

| | | |
|---|---|---|
| 28. | బర్కతు | 151 |
| 29. | భద్రత | 154 |
| 30. | దండుగు | 157 |
| 31. | ఆక్రందన | 168 |
| 32. | చెదిరిన గూడు | 170 |
| 33. | తూర్పు పడమరైతే | 175 |
| 34. | దొరుకునా ఇటువంటి సేవ... | 179 |
| 35. | నష్ట పరిహారం | 186 |
| 36. | మరో తాబేలు – కుందేలు | 191 |
| 37. | పరాయికరణీయం | 197 |
| 38. | విరామం | 202 |
| 39. | శ్రీ సత్యనారాయణ వ్రతం | 209 |
| 40. | తరాల తరంగాలు | 216 |
| 41. | భీమయ్య కల | 223 |
| 42. | మలుపు | 235 |
| 43. | బుడగలు | 244 |
| 44. | తలదాచుకునేందుకు.... | 250 |
| 45. | అవకాశం | 257 |
| 46. | శ్రమ సౌందర్యం | 261 |
| 47. | అణచబడిన అలలు | 265 |
| 48. | మానవత్వం ఫలించింది! | 274 |
| 49. | అనుబంధాలు–అనురాగాలు | 281 |
| 50. | ఏటికి ఎదురీది.... | 289 |
| 51. | జ్ఞాపికల జ్ఞాపకాలు | 297 |
| 52. | హృదయ వీణ | 306 |
| 53. | ఉత్సవం – ఊరుకు ఊతం | 314 |
| 54. | వాట్సాప్ లో వాట్సప్? | 322 |
| 55. | సమ్మిళితులు | 328 |
| 56. | తెలుగు సాహిత్య సత్తా | 334 |

# జీవిత సత్యం

"అబ్బబ్బ ఎంత ఉక్కగా ఉంది? పిక్నిక్కేమోగానీ ఇదో శిక్షలా ఉంది."

"పెందరాలే బయలుదేరుదామంటే వేకువజామున లేవడం అలవాటు లేదాయే. బారెడు పొద్దెక్కాక, మే నెలలో, ఉక్కగా ఉండకపోతే చలిగా ఉంటుందా?" ఎండకు తోడుగా ఓ చుది కదా" మా ఉమేశ్ తక్కువ తినలేదు.

" ఉండ చోటిస్తే పండ మంచమడిగాడట నీలాంటివాడు. ఎస్.టి. బస్సుల్లో, రద్దీతో గోలగోలగా ఉంటుంది. ప్రైవసీ ఉండదు, అని కారు అమరిస్తే నీకు ఇంకా ఎ.సి. కావాల్సొచ్చింది."

"పోనీండీ. ఏదో కుర్రతనం. మనం ట్రైన్‌లో ఎప్పుడూ ఏ.సి.లో వెళతాం. ఇప్పుడు కూడా అలాగే అనుకున్నాడు పాపం." మా ఆవిడ మామూలుగానే సుపుత్రుణ్ణి వెనకేసుకొచ్చింది.

హోం మినిష్టరు జోక్యం నా నోటికి తాళం వేసింది.

మా వాడి ఇంటర్మీడియట్ ఏమోగాని, రెండు సంవత్సరాల నుండి ఎక్కడికీ వెళ్ళలేదు. ఉమేశ్ పరీక్షలై, సుమ ఎనిమిదో తరగతి ఫలితాలు రాగానే ఈ మహాబలేశ్వర్ ప్రోగ్రాం వేశాను. రొటీన్‌తో విసుగెత్తిపోయింది మరి!

ఆ హిల్ స్టేషన్‌పై ప్రకృతి మాత ఒడిలో సేద తీర్చుకుంటే కాస్త ఫ్రెష్‌గా ఉంటుంది. దట్టంగా పెరిగిన చెట్లు, పచ్చచీర చుట్టుకున్నట్టుగా ఉన్న లోయలు నయనానందకరంగా ఉంటాయి. ఒక్కో కోణం నుంచి ఒక్కో అందాన్ని చిందిస్తాయి.

అక్కడి సూర్యాస్తమయం దృశ్యం చూడాల్సిందే తప్ప వర్ణించ నలవి కాదు. ఇంత ఎండాకాలంలో కూడా మృదువుగా స్పృశించే చల్లని మలయమారుతం మనసునాహ్లాదపరుస్తూ ఏదో లోకంలోకి తీసుకెళ్తుంది. అప్పుడు మా వాడికి ఏ.సి. పేరు కూడా ఉచ్ఛరించడానికి ఉండదు.

నా చిన్నతనం జ్ఞాపకం వచ్చింది. మా నాన్నగారెప్పుడూ ఇలా విహారయాత్రకు తీసుకుపోయింది లేదు. ఫ్యాక్టరీ పని. నాలా ఎల్.టి.సి., ఉండేది కాదు మరి!

ఓసారి నేను స్కూలు ఫైనల్ పాసైంతర్వాత షిర్డీ వెళ్లాం. దాదర్లో ట్రైన్ ఎక్కి మన్మాడ్‌లో దిగాం. అక్కడి నుండి బస్సులో షిర్డీ వెళ్లాం. రైల్లోగానీ, బస్సులోగానీ రిజర్వేషన్ ప్రసక్తే లేదు. దానికయ్యే అల్ప ఖర్చు కూడా భారంగా ఉన్న రోజులవి! మా పిల్లలకిప్పుడు ఏ.సి. కావాలి!

"ఏమండి ఇక్కడ లంచ్ చేద్దాం, అంటున్నారు పిల్లలు" వాణి అరుపు నన్ను వర్తమానంలోకి తెచ్చింది. కారు ఓ మాంచి హోటల్ ముందు ఆగింది. అందరం దిగాము. డ్రైవరు బిల్లు, మా బిల్లులో కలుపమని కౌంటర్‌లో చెప్పి, ఏ.సి. డైనింగ్ హాల్లోకి నడిచాము. మా ఆవిడ దక్షిణాది, పిల్లలు చైనీస్, నేనేమో పంజాబీ... అలా ఎవరి అభిరుచికి తగ్గ ఐటెమ్స్, ఆర్డరు చేసి, మంద్రంగా వస్తున్న పంకజ్ ఉధాస్ గజల్స్ వింటూ కూర్చున్నాము. మా ఉమేష్ బాబా సెహగల్ ఫ్యాన్. ర్యాప్‌సాంగ్ పెట్టించమని గోల. అంతలో సూప్ వచ్చింది. మా దృష్టి మారింది. చేతికీ, నోటికీ పని కలిగింది. మిగతా దినుసులు రాగానే వాటిమీద పడ్డాం.

వెజ్ మంచూరియన్ నోట్లో వేసుకున్నాడో లేదో "అబ్బా" అని అరిచాడు మావాడు. కారం ఎక్కువయిందని ఫిర్యాదు. నేను రుచి చూసాను. మరీ కారంగా లేదు. దానికే అంతగా అరవవలసిన పని లేదు.

నాకు మళ్లీ పాత రోజులు జ్ఞాపకం వచ్చాయి. మా నాన్నగారి హయాంలో ఎప్పుడూ ఇలా హోటల్లో భోజనం చేసింది లేదు. ఏ యాత్రకు వెళ్లినా ఇంట్లోవి వంటకాలు తీసుకెళ్ళేవాళ్లం. తిరుపతి లాంటి చోట్లో వంట చేసుకునేవాళ్లం. ఇప్పుడలా చేద్దామంటే పిల్లలేమో కానీ వాణి పడనివ్వదు.

'హాయిగా తిరగడానికి వెళ్లినచోట వంటావార్పు ఏమిటండీ? కొంత డబ్బు మనది కాదనుకుంటే ఇష్టమైంది దొరుకుతుంది' అని కామెంట్.

ఇష్టమైంది దొరుకుతుంది. కానీ అది మన టేస్ట్‌కు తగ్గట్టు ఉంటుందని గ్యారంటీ ఏమిటి? లేకపోయినా సర్దుకుపోతుందా అంటే అదేం లేదు. హోటల్ వాళ్లతో గొడవ పెట్టుకుని ఓ సీను క్రియేట్ చేస్తుంది.

"ఏమండీ" నన్ను కదుపుతూ అంది శ్రీమతి. "పాపం అబ్బాయి ఇష్టపడి వెజిటేరియన్ మంచూరియన్ తెప్పించుకుంటే ఇంత ఘోరంగా ఉంది. నోరంతా పాడైపోయింది. అమెరికన్ చాప్సీ తెప్పించండి. దీనికి డబ్బులు కట్టం అని చెప్పండి."

"బిల్లు సంగతి నీకెందుకు గానీ, నీకిష్టమైంది చెప్పు. నేనెందుకూ మధ్యన?"

# సమ్(?)బంధాలు

ఉపోద్ఘాతం

గేట్‌వే ఆఫ్ ఇండియా! మన దేశ కవాటం! అరేబియా సముద్రపు ఊసులు వింటూ, తన దగ్గరకు వచ్చే సందర్శకుల సేద తీరుస్తూ, ఎందరో చిన్నా, చితకా, చిల్లర వ్యాపారులకు జీవనోపాధి కల్పిస్తూ, నిన్నటి బొంబాయి, నేటి ముంబయికి తలమానికమై నిలబడ్డ కట్టడం. ఒకనాటి బ్రిటిష్ ఇంపీరియలిస్టుల ప్రవేశానికి చెరగని గుర్తు. రెండు వందల సంవత్సరాల పరిపాలన సమాప్తమైనా, గతాన్ని గుర్తుచేస్తూ రాబోయే శతాబ్దాల్లోకి తొంగిచూస్తున్న కట్టడం.

సాయంత్రం అయిదయింది. సముద్ర విహారం చేయించే ఓడల సంఖ్య పెరిగింది. ఎలిఫెంటా గుహలకు పోయే బోట్ల రద్దీ తగ్గింది. సందర్శకులు టీ, ఫలహారాలమ్మే వాళ్లను ఆశ్రయిస్తున్నారు. ఫోటోగ్రాఫర్లు ఆల్‌బమ్‌లు చూపిస్తూ పర్యాటకులను ఆకట్టుకుంటున్నారు. కొందరు వలయంగా ఏర్పడి కోతి విన్యాసాలను చూస్తున్నారు.

ఓ మూల, సిమెంటు చప్టాపై కూర్చున్న రాజారాం, తన లోకంలో ఉన్నాడు. సముద్రపుటలల్లాగే అతని మనసు అల్లకల్లోలంగా ఉంది. ఎదురుగా తాజ్ ఇంటర్ కాంటినెంటల్! మన దేశంలో అత్యంత ఖరీదైన హోటల్! అక్కడ తను ఎన్ని పార్టీలకు హాజరయ్యాడో! ఇప్పుడు? అక్కడేకదూ, హిమ్మత్ భాయితో కరచాలనం చేసింది? అప్రయత్నంగా చేతులు చూసుకున్నాడు. రేఖలు గజిబిజిగా ఉన్నాయి. ఇదంతా తలరాతా.. న్నో...

**రాజారాంలోని రణగొణ..**

కారు పార్కు చేసి వెనక్కి తిరగగానే రెండు చేతులూ చాచి హిమ్మత్‌భాయి..

ఆహ్వానిస్తూ... అతన్ని చూస్తే చాలు పెదవులు నాకు తెలియకుండానే విచ్చుకుంటాయి. మనిషి చాలా విచిత్రంగా ఉంటాడు. ముఖ్యంగా అతని మాటలు వినాలనిపిస్తుంది. లోపలికి

వెళ్లాక తను చూపిన నమ్రత, నేను జీవితంలో మరువలేను.

అతన్తో తొలి పరిచయం తాజ్‌లో ఇండియన్ మర్చంట్స్ ఛాంబర్ ఆధ్వర్యాన జరిగిన సెమినార్లో జరిగింది. మా ఉత్పత్తుల ఎగుమతి అవకాశాల్ని అంచనా వేయడానికి ఓ సదస్సు నిర్వహించారు. ఆరోజు హిమ్మత్‌భాయి నాకేసి గుచ్చిగుచ్చి చూడటం నేను గమనించాను. అది నాకు గర్వకారణం.. అలాగే నేను గుచ్చిగుచ్చి చూశాను.. చాలా మందిని ఆ తర్వాత రెండు మూడు 'వెట్' పార్టీల్తో మా బంధం గట్టిపడింది.

"జుహూ సెంటార్ హోటల్"

మారుతి థౌజెండ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చాడు హిమ్మత్‌భాయి. అప్పటికే నేను లాంజ్‌లో కూర్చున్నాను. పర్మిట్ రూంలోకి వెళ్లాం. అతను పక్కా శాకాహారి. వాళ్లింట్లో దుంపలు, ఉల్లి, వెల్లుల్లి కూడా నిషిద్ధం. మద్యం ప్రసక్తే లేదు. కానీ తను పార్టీలిస్తాడు. జ్యూస్ మాత్రం తాగుతూ, ఎవరికేం కావాలో అది ఆర్డరు చేస్తూ, కొసరి కొసరి తినిపిస్తాడు, తాగిస్తాడు. ఆరోజు మొదటిసారి అతని సంభాషణ, కొత్త మలుపు తిరిగింది.

అతను హిందీలో "రాజాసాబ్, పురుషోత్తం జీ మీకు బంధువు కదా. కంపెనీలో మీకు వాటా ఇచ్చే ఉంటారు. చాలా మంచి మనిషి" అంటూ ప్రారంభించాడు.

"పురుషోత్తంగారు నాకు బంధువులే. మామ వరసవుతారు. ఆయన కంపెనీలకు చెంది నాకెలాంటి వాటా లేదు." హిమ్మత్‌భాయి ఫీలింగ్ చూసి నాకెంత న వచ్చిందో!

"అదేంటి భాయ్? కంపెనీ మొత్తం నడిపించేది మీరు. మీకు షేర్ లేదంటే నమ్మలేకపోతున్నాను" అన్నాడు.

"మీరు నమ్మినా నమ్మకపోయినా, అది నిజం. నేను నెలజీతం తీసుకునే ఉద్యోగినే. మామయ్య చలవవల్లే ఈరోజు ఈ పొజిషన్‌లో ఉన్నా."

"రాజా సాబ్, అది మీ వినయం... నేను అర్థం చేసుకోగలను. కానీ మీతో నేను ఏకీభవించలేను" అన్నాడు.

నేను నా ముందు గ్లాసందుకుని గల్ప్ చేసాను.

సరిగ్గా రెండున్నర గంటల సమావేశమది. హిమ్మత్ భాయికి వీడ్కోలు పలికాక కంపెనీ కారు డ్రైవ్ చేసుకుంటూ వచ్చాను. బాంద్రాలో నా నివాసం. సొంత ఫ్లాటు. ఇంట్లోకి నడుస్తుంటే నిన్నటిదాకా ఎంత గర్వమో... ఎందుకో మనసు తూలుతోంది. కళ్ళు ఎర్రబడ్డాయేమో! విచిత్రంగా చూసింది "మానసి" మానసి నా భార్య, మాకు ఇద్దరు పిల్లలు...

"నన్ను కొంచెంసేపు ఏకాంతంగా ఉండనీ" అని ఫ్రిజ్ తెరిచి, నా గదికి సరంజామాతో సహా చేరిపోయాను.

# ఆస్వాదన

సాయంత్రం ఆరున్నర.

అది బొంబాయి ఆంధ్రమహాసభ ప్రాంగణం.

పెళ్లి రిసెప్షన్‌కు సూచికగా, వేదికపై రెండు సింహాసనాలు. పైన వధూవరుల పేర్లు. లోగిలంతా రంగురంగుల షామియానా. ప్రాంగణం కళాత్మకమైన విద్యుద్దీపాలతో మెరుస్తోంది. కేటరింగ్ వారు, వారి వారి విధుల్లో ఉన్నారు. కూరగాయలతో అందమైన ఆకృతులు చెక్కిన వేదిక, ఆహుతులను ఆకర్షిస్తోంది. పైన అయిదు బెడ్ల రూములో నలుగురు మిత్రులు కూర్చుని పిచ్చాపాటీలో పడ్డారు. వారంతా కాలేజీ వదిలి పాతికేళ్ళు. ఆ పంచపాండవుల్లోని అయిదో మిత్రుడు గణేశ్వర్ కూతురి పెళ్లి సందర్భంగా వారు ముంబయిలో కలిసే యోగం కలిగింది. పగలు శాస్త్రయుక్తంగా పెళ్లి. ఆ తర్వాత కమ్మని భోజనం వడ్డింపు (బఫే కాదు). భుక్తాయాసం తీర్చుకుని, టీ సేవించి యూనివర్సిటీలోని తమ కాలేజీ జీవితం నెమరు వేసుకున్నారు. ఆ తర్వాత చర్చ, వారి కుటుంబ జీవితం, ఉద్యోగ పర్వంమీదికి మళ్లింది.

"మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ కాగానే మారుతీ గుర్గాం ప్లాంటులో ఉద్యోగం వచ్చింది. రెండేళ్ల తర్వాత పెళ్లి. ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో పాప, బాబు" ముగించాడు గురుప్రసాద్.

"నువ్వు టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్‌లో ఉండాల్సింది" శాంతకుమార్ అందుకుని కొనసాగించాడు. వెనకటికెవడో నీ లాంటివాడు, రామాయణం చెప్పరా అంటే 'కట్టె, కొట్టె, తెచ్చె అన్నాడట.' "దాని భావమేమి శాంతకుమారా?" గంగమోహన్ సందేహం.

"రామాయణంలో పిడకలవేటలా నువ్వొహడివి. ఆమాత్రం తెలీదూ? వారధి కట్టే, రావణుని కొట్టె, సీతను తెచ్చె."

"మరి వారధి కట్టడానికి పూర్వపు కధో" రాజేశ్వర్ ఉడికింపు.

"ఓరి నీ ధర్మసందేహం మీద కడపబాంబులు పడా. ప్రస్తుతం మనం మన కాలేజీ తర్వాతి జీవితం గురించి చెప్పుకుంటున్నాం. రామాయణ పారాయణం కాదు. ఆ, చెప్పవయ్యా

గురూ! ఎన్ని ప్రమోషన్లు కొట్టావు? ఏమేం సంపాదించావ్? గంగమోహన్, టాపిక్ వదల్లేదు.

"మారుతీలో జేరింతర్వాత నేను పక్కా ఉత్తరాది వాణ్ణయ్యాను. క్వార్టర్సులో కొన్నాళు ళ్ళుండి, సొంత సైటులో ఇల్లు కట్టుకున్నాను. ఉద్యోగ సోపానంలో నాలుగయిదు మెట్లెక్కి ప్రస్తుతం చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ (ప్రొడక్షన్)గా ఉన్నాను. ఏదో జీవితం సాఫీగా సాగుతోంది" గురుప్రసాద్‌లో అదే మితభాషణ.

"శాంతా! ఇక నీ వంతు" శాంతకుమార్‌వైపు తిరిగాడు గంగమోహన్.

"మీకు తెలుసుగా, మన డిగ్రీ కాగానే భెల్ (బి.హెచ్.ఇ.ఎల్.)లో ట్రైనీ ఇంజినీయరుగా చేరాను. ప్రమోషన్‌పై భోపాల్ వెళ్లి, అక్కడ అయిదు సంవత్సరాలు చేయగానే హోమ్ సిక్‌నెస్ వచ్చింది. ఎన్నో పైరవీలు చేసి తిరిగి భాగ్యనగరం వచ్చాను. రెండేళ్ళక్రితం వి.ఆర్.ఎస్. తీసుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం భాగస్వామ్యంలో ఓ స్పేర్ పార్ట్ ఫ్యాక్టరీ పెట్టాను. మా సప్లై అంతా భెల్‌కే. అలా పరోక్షంగా కూడా భెల్ నన్ను ఆదుకుంటోంది. ఇక కుటుంబ విషయానికొస్తే ఇద్దరాడపిల్లలు, ఒక తల కొరివిపెట్టేవాడు. పెళ్లయిన తర్వాత పెద్దమ్మాయి అమెరికా వెళ్లింది. చిన్నమ్మాయి ఎమ్మెస్సీ చేస్తోంది. ఇక సుపుత్రుడు ఇంజినీరింగ్ చేసి, అప్లికేషన్ల పర్వంలో రెండేళ్లు గడిపి ఇప్పుడు మా ఫ్యాక్టరీ చూసుకుంటున్నారు. ఈ ఫ్యాక్టరీ, ఒక విధంగా నేను వాడికోసమే పెట్టాను. ఇక సంపాదనకొస్తే, రామచంద్రపురంలో డాబా ఇల్లు, మియాపూర్‌లో రెండెకరాలు, అవి ఇళ్ళ సైట్లుగా మారుస్తున్నాను. ఫ్యాక్టరీలో భాగస్వామ్యం, కొంత బ్యాంక్ బ్యాలెన్సు, చిట్టీలు" శాంతకుమార్ ముగించాడు.

"నీకు కాలేజీ రోజుల్లో వ్యాసరచనకు బహుమతులు ఊరకే రాలేదు. పాతికేళ్ళ జీవితాన్ని పాతిక వాక్యాల్లో చెప్పావు" అది ప్రశంసో, వెటకారమో తెలీని టోన్‌లో అని "ఆ, రాజేశ్వర్ నీ మాటేమి?" అనడిగాడు గంగమోహన్.

"మా అందరితో చెప్పించుకుని, ఆ తర్వాత రిసెప్షన్‌కి టైమైమందని తప్పించుకోవాలని చూస్తున్నావా? అదేం కుదరదు. ముందు నీ సంగతి చెప్పు" రాజేశ్వర్, అన్నాడు.

"నా గురించి మీకు తెలీందేముంది? మీరెవ్వరూ జవాబివ్వకపోయినా ఎప్పటికప్పుడు నా విషయాలు తెలుపుతూనే ఉన్నాగా! అయినా మీ మాటెందుకు కాదనాలి? వినండి. జీవితంలో పైకెదగాలంటే ఎదుగూబొదుగూ లేని ప్రభుత్వరంగంకంటే, ప్రైవేటురంగమే నయమని, భోపాల్‌లో ఓ చిన్న కంపెనీలో ప్లాంట్ సూపర్‌వైజర్‌గా చేరాను. పై పదవుల వేటలో మూడు నాలుగు కంపెనీలు మారి ప్రస్తుతం ఓ రెండు వేల కోట్ల కంపెనీలో ప్లాంట్ ఇన్‌చార్జిగా ఉన్నాను. మన రాష్ట్రంలో మనకెలాగూ విలువ లేదు కాబట్టి భోపాల్‌లోనే స్థిరపడ్డాను. పెద్ద బంగళా, రెండు కార్లు, నౌకర్లూ అన్ని హంగులూ అమర్చుకున్నాను. మీలా నాకు పెన్షనుండదు కాబట్టి ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్లలోని పెట్టుబడులతో నా రిటైర్డ్ లైఫ్ సాఫీగా సాగేలా ప్లాన్ చేసుకున్నాను. పిల్లల విషయానికొస్తే, ఒకబ్బాయితో

# పసికూనలు - ప్రచారవీణలు

"నువ్వెన్నయినా చెప్పు శైలేశ్, నేను సమర్థించను"

"ఏం ఇందులో తప్పేముంది?"

"తప్పా, తప్పున్నరా? కాలేజీలో మానవత్వంపై ఎన్నో లెక్చర్లు దంచిన నువ్వు చేయాల్సిన పనేనా ఇది?"

"అసలు మానవత్వం అంటే ఏమిటో తెలుసా నీకు? తెలిస్తే ఇలా అనవు."

"నీ నుండే తెలుసుకోవాలి చెప్పు"

"బిచ్చమెతుకు తిరిగే పిల్లలకు ఉపాధి కల్పించటం మానవత్వం కాదా? అసాంఘిక శక్తుల పాలిటబడ్డ పసికూనలను శ్రామికశక్తిగా మలచ ప్రయత్నిస్తున్నందుకు మెచ్చుకోవాల్సింది పోయి, నిందిస్తున్నావేంటి సురేందర్?"

"ముక్కు పచ్చలారని పిల్లలను, మండుటెండలో, మీ కంపెనీ బ్యానర్ పట్టుకు నుంచో బెట్టడం, అమానుషం కాదూ? కాళ్లు పీకుతున్నా గంటలకు గంటలు నుంచోడంలో ఉన్న బాధ, ఏ.సి. రూముల్లో ఏ.సి కారులో తిరిగే నీకేం తెలుసు?"

"శ్రమ లేకుండా ఏదీ సాధ్యం కాదు. భుక్తికై ఆ మాత్రం కష్టపడకపోతే ఎలా? ఇక నా ఏ.సి. జీవితశైలి గురించినీవు దెప్పనవసరం లేదు. కడుపులో చల్ల కదలకుండా పీ.జీ. వరకూ చదువు వెలగబెట్టిన నీకంటే, కష్టమంటే ఏమిటో నాకే బాగా తెలుసు. అనుక్షణం ఒడుదొడుకుల నెదుర్కొని, ఫీజులకు, పుస్తకాలకు, ఇతర ఖర్చులకు, పేపర్‌బాయ్‌గా, కౌంటర్ సేల్స్‌మన్‌గా, పార్ట్‌టైం టైపిస్ట్‌గా, ట్యూషన్ల మాష్టారుగా ఎన్నో రూపాలెత్తి ఎం.బి.ఏ., పట్టా సాధించాను. శ్రమసౌందర్యం గురించి నీలాంటి వారినుండి లెక్చరు వినాల్సిన గతి నాకు పట్టలేదు."

"అదేంటి శైలేశ్! అంత ఆవేశపడతావ్? కాస్త నిదానంగా ఆలోచిస్తే నా పాయింట్ నీకర్థమౌతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారాన్ని సాధించాలనే నీ ఎం.బి.ఏ. బుర్రకు

హాట్స్టాఫ్. కాని ఆ పసికూనల వైపు నుండి కూడా చూడు. నా పాయింట్ అర్థమౌతుంది. నా ఆవేదన తెలుస్తుంది."

"సురేందర్, ఆ పిల్లలపట్ల నీ ఆవేదన నిజమే అయితే, వారికొరకు నీవు చేసిందేమిటి? వారి మొహాన ఓ రూపాయి వేసి చేతులు దులుపుకోవడం కాకుండా, వారికో జీవితాన్ని ఇవ్వడానికి నీవుగానీ నీ భావజాలం పంచుకునే మిత్రులుగానీ, నిర్మాణాత్మక పనులేమైనా చేపట్టారా?"

'తేనెతుట్టెను కదిలించానురా దేవుడా' అనుకున్నాడు సురేందర్. చర్చను దారి మళ్ళించాలని "ఇలా వాదులాడుకుంటూ పోతే తెల్లార్తుంది. గానీ, హరిత, పిల్లల విషయాలు చెప్పు."

వారి మాటలు కుటుంబ సంగతుల వైపుకు మళ్ళాయి.

సురేందర్, శైలేశ్ బాల్యస్నేహితులు. ఇద్దరూ ఉస్మానియా యూనివర్సిటీలోనే చదివారు. కాలేజీ రోజుల్నుంచీ వారికి అభిప్రాయభేదాలున్నాయి. అయినా విడదీయలేని స్నేహం, అదే చిత్రం! బ్రతుకు బాట ఒకరిని బెంగుళూరు చేరిస్తే, ఇంకొకరిని ముంబయి వైపు నెట్టింది.

సురేందర్ ముంబయిలో ఓ ప్రైవేటు సంస్థలో ఆఫీసరు, శైలేశ్ బెంగుళూరులోని ఓ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థలో వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్ అండ్ ఎడ్మినిస్ట్రేషన్)

ముంబయిలో తమ క్రొత్తప్రొడక్ట్ లాంచింగ్‌కి వచ్చాడు శైలేశ్. ప్రొద్దున్నుంచి కంపెనీ అధికారులతో, డీలర్లతో మీటింగులు, అడ్వర్టైజింగ్ ఏజెన్సీకి బ్రీఫింగ్, ప్రెస్ కాన్ఫరెన్స్... బిజీ, బిజీ.

అంత హడావుడిలోనూ మరవకుండా, తన చిన్ననాటి నేస్తానికి ఓ సాయంత్రం కేటాయించాడు. సురేందర్, తమ ఇంటికి రమ్మని ఎంత బలవంతం చేసినా, సమయాభావం వల్ల అతన్నే తన హోటల్‌కి, డిన్నర్‌కి పిలిచాడు.

ఆ సందర్భంలో వారి సంభాషణ వేడిగా మొదలైనా, ఒకరొకరి కుటుంబ భోగట్టాలతో ఆప్యాయంగా ముగిసింది. రాత్రి పదిగంటలు కావడంతో సురేందర్ అయిష్టంగానే నగర శివార్లలోని తమ ఫ్లాటుకు బయలుదేరాడు.

సురేందర్ వెళ్ళిపోయినా, అతను లేవనెత్తిన అంశాలు శైలేశ్‌ను వీడలేదు. ఆరోజు సంఘటనలను మననం చేసుకుంటే... ముంబయి అంతటా తమ క్రొత్త ప్రొడక్టు బ్యానర్లు! ప్రతి వందమీటర్లకు ఇద్దరు పిల్లలు తమ బ్యానర్ పట్టుకుని నుంచున్నారు. ఈ వినూత్నవిధానం వల్ల, అవి అందర్నీ ఆకర్షించాయి. టీ.వీ. ద్వారా, హోర్డింగ్ ద్వారా అంత ప్రచారం లభించేది కాదు. ఖర్చు మాత్రం ఎన్నోరెట్లు ఎక్కువయ్యేది. ఫలితంగా –

# వాట్సాప్ లో వాట్సప్?

"ఏమండీ! ఈ మెసేజ్ కాస్త పంపి పెట్టరూ"

'చచ్చిందిరా గొర్రె' అనుకున్నాను. ఇక ఇవాళ నా నవలాపఠనం అటకెక్కినట్టే. వాళ్లమ్మ పుట్టిన రోజు సందర్భంగా, మా అమ్మాయి, స్మార్ట్ ఫోన్ కొనివ్వడం కాదు గానీ, అది నా పీకల మీదికొచ్చింది. ఫోన్ యాక్టివేట్ కావడమే ఆలస్యం, కనీసం పాతిక మంది బంధువులకు, చెలికాండ్లకు, వారి వారి వాట్సాప్ బృందాల్లో చేర్చుకోమని ఫోన్ చేసి మరీ చెప్పింది మా కాంతం. ఇంకేముంది? సందేశాల వరద పొంగిపొర్ల సాగింది. ఆ వరదలో తను మునిగింది సరే, కాని నన్ను కూడా దాంట్లోకి లాగింది. అదే నా సమస్య. నా భార్యారత్నానికి ఇంగ్లీష్ అంతగా రాదు. కష్టపడి చదివి, అర్థం చేసుకుంటుంది, కాని జవాబివ్వడం రాదు. అదిగో అక్కడే నన్ను ఇరికించింది. అనకూడదు గానీ, మా నలభైఏళ్ల కాపురంలో ఎప్పుడూ అంత గోముగా, మరింత ప్రేమగా, అడిగింది లేదు. నేను పడిపోయాను. ఇక నా ప్రాథమ్యాలకు తిలోదకాలిచ్చి, సతీసేవలో మునిగిపోయాను.

తీరిగ్గా కూచుని సందేశాలు ఎలా కంపోజ్ చెయ్యాలో, అటోమాటిగ్గా వచ్చే మాటల సూచికలను ఎలా ఎంపిక చేసుకోవాలో, నవ్వుల, పువ్వుల,లైకుల, బావుందనే సంజ్ఞలు ఎలా వాడాలో వివరంగా చెప్పాను. తెలుగు యాప్ డౌన్ లోడ్ చేసి, తెలుగులో సందేశం రాయడం నేర్పాను. నిజం చెప్పొద్దూ? ఈ లేటు వయసులో కాంతంతో ఆ ఏకాంతం భలేగా ఉంది. ఆ' ముచ్చట సరే గానీ, రోజువారీ కార్యక్రమాల్లో చాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది నాకు.

మెసేజ్ వచ్చిన శబ్దం రావడమే ఆలస్యం, చేస్తున్న పని వదిలేసి, మొబైల్ అందుకుంటుంది. ఇక వదిలేసిన ఆ పని పని, గోవిందా గోవిందా! వంటలు మాడిపోవడం, పప్పులో ఉప్పు వేయడం మరిచిపోవడం, ఒక్కోసారి రెండుసార్లు వేయడం, గ్యాసు ఆన్ లో ఉంచి, సందేశాలు చూసుకోవడంలో పడిపోవడం, ఇల్లు సర్దే సమయం లేక, అంతా చిందర వందరగా ఉంచేయడం, ఇలా ఎన్నో అపశ్రుతులు. ఓ సారి అదే మాటంటే"మనమ్మాయి,

మీకు గాకుండా నాకు స్మార్ట్ ఫోన్ ఇచ్చిందని మీకు కుళ్లు. మనమ్మాయి పుణ్యమా అని, ఈ ఫోన్ చలవతో, ఇవాళ లోకంలో ఎక్కడ, ఎప్పుడు, ఏం జరుగుతోందో క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నాను. మరిచిపోలేని మాయా బజార్ పాటలు ఈ బుల్లితెరపై కనువిందు చేస్తున్నాయి. ఇన్నేళ్ల మన కాపురంలో నేను ఇంత చురుకుగా. ఇంత సంతోషంగా ఎప్పుడూ లేను. ఇప్పుడు నా కళ్లు తెరుచుకున్నాయి. నేనానందంగా ఉంటే మీరు ఓర్వలేక, నన్ను అదుపులో పెట్టాలని చూస్తున్నారు. ఇప్పుడా పప్పులుడకవ్. మీరు చెప్పిందే వేదమనుకునే రోజులు పోయాయి. మీరు సై' అంటే సై' అనే రోజులు కూడా పోయాయి. నాకు మన పిల్లల అండ ఉంది. నన్నేమైనా అన్నారో? వాళ్లకు చెప్పి మీ ఆట కట్టిస్తాను. ఖబర్దార్!" అని దులిపెసింది.

మా ముగ్గురు పిల్లలూ తల్లి పార్టియే. నా ఉద్యోగ బాధ్యతల్లో పడి వారిని అంతగా దగ్గరకు తీసుకోని ఫలితం!

చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవా!' విషయాన్ని సాగదీసి ఫలితముండదని తెలిసి, తోకముడిచాను. మరీ బెట్టుచేస్తే, ఆ రుచీ, పచీలేని కూడుకు కూడా నోచుకోనేమో? అన్న దిగులుతో, మా ఆవిడ ఆగడాలు, కిక్కురుమనకుండా సహిస్తున్నాను. కాలం మారింది, మనమూ మారాలి' అని సరిపుచ్చుకుంటూ రోజులు వెళ్లదీస్తున్నాను.

రెన్నెళ్ల క్రితం, ఓ పెళ్లికని మా ఊరు వెళ్ళాం. వేయికి మించని జనాభా ఉన్న మా ఊళ్ళో మంచినీటి సౌకర్యం లేదుగాని, కేబులుంది, ఇంటర్నెట్ ఉంది కాని, వై ఫై లేదు. దాంతో చురుకుఫోన్ మూగపోయింది. మా కాంతంలో కూడా చురుకుదనం తగ్గింది. నాకు మహదానందం కలిగింది. కాని అది ఎంతోసేపు నిలువలేదు.

మా బంధువలబ్బాయిని పట్టి, వేయి రూపాయల డేటా కొనుగోలు చేసింది నా సతీమణి. ఇంకేముంది? వాట్సాప్ సందేశాల రాకపోకలు పునరుద్ధరింపబడ్డాయి. కాంతం మొహంలోకి కాంతి తిరిగొచ్చింది.

అక్కడికొచ్చిన చుట్టాలతో కొత్త బృందాలు ఊపిరిపోసుకున్నాయి. దాంతో రోజువారీ సందేశాల సంఖ్య, వేయి దాటింది. వేయి రూపాయల డేటా ముచ్చటగా మూడు రోజుల్లో హరీ మంది. రీచార్జికై మళ్లీ జేబును తడమాల్సి వచ్చింది. బంధువులముందు ఏడ్వలేక, బలవంతంగా పెదవులపై నవ్వు తెచ్చుకుని కావాల్సిన డబ్బిచ్చాను. వాట్సాప్ ప్రాణం పోసుకుంది. మా ఆవిడ మొహం కళకళలాడింది.

ఫోన్ పనిచేయడం లేదు మర్నాడు బిక్కమొహం వేసుకుని నా దగ్గరకు వచ్చింది నా సగభాగం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manolla+Mumbayi+Katalu**

* * *